ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు

చిక్కడపల్లి,ఫిబ్రవరి 29 : తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జి.చిన్నారెడ్డి నియమించడం హర్షణీయమని వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ అన్నారు. డాక్టర్ వైద్యనాథ్ ఆధ్వర్యంలో గురువారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ కృపాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, చంద్రశేఖర్, రామచంద్రరావు, మానస, వాణి, తదితరులు పాల్గొన్నారు.

మహారాణా ప్రతాప్ విగ్రహావిష్కరణ

అబిడ్స్, ఫిబ్రవరి 29 : మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని ముస్లింజంగ్ వంతెన వద్ద ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు మందడి అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ముస్లింజంగ్ వంతెన వద్ద ఠాకూర్ సురేందర్ సింగ్, సచిన్ రాజ్‌సింగ్ ఠాకూర్, డి సురేశ్ ఏర్పాటు చేసిన మహారాణా ప్రతాప్ విగ్రహాన్ని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘలులను తరిమికొట్టిన మహారాజు రాణాప్రతాప్ అని కొనియాడారు. హిందూ శిరోమణి అవార్డు అందుకున్న మహనీయుడని పేర్కొన్నారు. అనంతరం అనిల్‌కుమార్ యాదవ్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో మహంకాళి అమ్మవారి

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన

• పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వీహెచ్

పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు

అంబర్‌పేట, ఫిబ్రవరి 29 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక మహంకాళి అమ్మవారి ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 27 నుంచి పునఃప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం కాగా గురువారం ప్రదోషకాల పూజలు, ధ్వజస్తంభమునకు పుష్ప,ఫల, శయ్యాధివాసములు నిర్వహించారు.

ఎంపీ ఎం.అనిల్‌కుమార్ యాదవ్ పూజలు

ఉదయం 6 గంటలకు మంటప పూజలు, గర్తవ్యాసము, ధాతున్యాసము, రత్నన్యాసము, 10 గంటలకు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాన గావించారు. బలినిదేద, పూర్ణాహుతి, కుంభాభిషేకం తర్వాత మధ్యాహ్నం అన్నదానం చేశారు. మాజీ కార్పొరేటర్ పుల్లా నారాయణస్వామి, లీలాదేవి, యంరెడ్డి శంకర్‌రెడ్డి–విజయలక్ష్మి, పంజాల వెంకటేశ్‌గౌడ్–సుహాసిని దంపతులు ధ్వజస్తంభ ఏర్పాటుకు విరాళాలు అందజేశారు. పంజాల గిరిధర్‌గౌడ్–రంజని దంపతులు అన్నదానానికి సహకరించారు.

కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, వై.అమృత తదితరులు పూజలు చేశారు. దేవస్థానసేవా సమితి ముఖ్య సలహాదారుడు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, గిరిధర్‌గౌడ్, వై.శంకర్‌గౌడ్, రాజు, మల్లికార్జున్‌గౌడ్, సుధాకర్, కిశోర్, శ్రీధర్ గౌడ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పద్మావతిడీపీరెడ్డి, పులి జగన్, ఎన్.సాంబశివగౌడ్, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రమోహన్, ఏ. నర్సింహారెడ్డి, శ్రీరాములుముదిరాజ్, గణేశ్, మహేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహేశ్, సుధాకర్, మాజీ అధ్యక్షుడు సత్తిబాబుగౌడ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, నాయకులు సి.శ్రీనివాస్‌ముదిరాజ్, చుక్క జగన్, ఇ.అజయ్‌కుమార్, సి.కృష్ణాగౌడ్, పి.కృష్ణాగౌడ్, ఏ. మహేశ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల

సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

• చైర్మన్‌గా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎన్నిక

చైర్మన్‌గా ఎన్నికైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అభినందనలు తెలుపుతున్న జలమండలి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

అబిడ్స్/మెహిదీపట్నం, ఫిబ్రవరి 29 : వాటర్ వర్క్స్ ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే, వాటర్ వర్క్స్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కాలె యాదయ్య అన్నారు. గోషామహల్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రతినిధుల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాటర్ వర్క్స్ ఉద్యోగులు, అధికారులకు అసోసియేషన్ ప్రతినిధులు అందుబాటులో ఉండి అండగా నిలుస్తున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రతినిధులను ఎమ్మెల్యే యాదయ్యను ఘనంగా సన్మానించారు. చైర్మన్‌గా ఎన్నికైన కాలె యాదయ్యను సైతం ప్రతినిధులు సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా జీ. లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా శంకర్‌ప్రకాశ్, అధ్యక్షుడుగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగ్‌రావు, తదితరులు ఎన్నికయ్యారు.

అవినీతి అధికారులు, కాంట్రాక్టర్లను సస్పెండ్ చేయాలి

జలమండలి కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల ధర్నా, అధికారుల నిలదీత

కవాడిగూడ, ఫిబ్రవరి 29: డివిజన్‌లో జరుగుతున్న సివరేజీ నిర్మాణ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జలమండలి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, కాంట్రాక్టర్ల లైసెన్స్‌లను రద్దు చేయాలని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కవాడిగూడ డివిజన్ కమిటీ, తాళ్లబస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ నేతృత్వంలో బండమైసమ్మనగర్‌లోని జలమండలి కార్యాలయం ఎదుట ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ మాట్లాడుతూ డివిజన్‌లోని తాళ్లబస్తీ, అడ్వకేట్ కాలనీలో గత ఏడాదిగా సీవరేజీ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం చేస్తూ ప్రజల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న జలమండలి అధికారులు, కాంట్రాక్టర్లను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

బస్తీల్లో డ్రైనేజీ పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా ఇకా పూర్తి కాలేదన్నారు. పనులు త్వరగా నడవాలంటే డబ్బులు ఇవ్వాలని జలమండలి అధికారులు, కాంట్రాక్టర్లు బస్తీవాసుల నుంచి వేలల్లో వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై జలమండలి డీజీఎం కార్తిక్‌రెడ్డిని నిలదీయగా సమగ్ర విచారణ చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, డబ్బులను వాపస్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు.

ధర్నాలో బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎంసీ మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్ గంగపుత్ర, కేశవ రాజు, రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, సికింద్రాబాద్ ఓబీసీ మోర్చా సికింద్రాబాద్ అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, శివరాజ్, సురేశ్‌కుమార్, శేఖర్, సీహెచ్ శ్రీను, వై. శ్రీను, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోండి..

రంజాన్ మాసంలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేశ్ ధోత్రేతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. రంజాన్ మాసంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని, తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా వీడీసీసీ రోడ్లు, డ్రైనేజీ, సివరేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 29

మీడియా అకాడమీ చైర్మన్‌కు సన్మానం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్‌రెడ్డిని నియమించడం పట్ల ప్రముఖ సంఘ సేవకుడు సంపత్‌కుమార్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేయించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

– సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 29

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ అర్జున్‌రావు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ అర్జున్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ప్రొఫెసర్ గణేశ్ పదవీ విరమణ చేయడంతో ఈ నియామకాన్ని చేపట్టారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చొరువతో

డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మతులు

కాచిగూడ,ఫిబ్రవరి 29: కాచిగూడ రైల్వేస్టేషన్ రోడ్డు ప్రాంతంలో డ్రైనేజీ నిండటంతో బస్తీవాసులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానికులు గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి డ్రైనేజీ మరమ్మతు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి జలమండలి సిబ్బందితో డ్రైనేజీ పైపను బాగు చేయించారు. స్థానికులు ఎమ్మెల్యే, నాగేందర్‌బాబ్జికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భారతీయ నృత్య నీరాజనం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధర్‌రెడ్డి

రవీంద్రభారతి,ఫిబ్రవరి29ః నటరాజ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని ప్రధాన కళా మందిరంలో భారతీయ నృత్య నీరాజన ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధర్ రెడ్డి, ప్రముఖ నాట్యగురువు డా. వంగిపురం నీరజాదేవి, దైవజ్ఞశర్మ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాచీన శాస్త్రీయ కళలు మన దేశ వారసత్వ సంపదని, వాటిని ప్రభుత్వాలు పరిరక్షించుకోవాలన్నారు. నిర్వాహకులకు అభినందించారు. సభకు ముందు పలువురు చిన్నారులు కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు నిర్వహించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

కార్యక్రమంలో మల్లాది వెంకట కుటుంబ శర్మ,ఆకెళ్ల గోపాలకృష్ణ, డైరెక్టర్ దొంతు రమేశ్, వాసుదేవ, రాజనరేందర్,రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో సౌకర్యాల మెరుగునకు చర్యలు

మల్లేపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో సౌకర్యాల మెరుగునకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం మల్లేపల్లి ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్‌తో కలిసి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో బెంచ్‌ల ఏర్పాటు, గదుల ఆధునీకరణ, విద్యుత్ వైరింగ్, టాయిలెట్ల మరమ్మతులు తదితర పనులపై పాఠశాల సిబ్బందితో చర్చించారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 29

ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి,ఫిబ్రవరి 29 : తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఉద్యమకారుల సంక్షేమ సమితి గౌరవాధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల స్థలాన్ని కేటాయించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు రూబీ స్టీవెన్‌సన్, సమితి ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు బండి రమేశ్, సుధాకర్, కారుణాయశ్వాల్, నగేశ్వర్‌రావు, అర్జున్ రావు, రామచందర్‌గౌడ్, యుగేందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న మేరు సంఘం నేతలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 29 : త్వరలో తెలంగాణ మేరు సంఘం ఎన్నికలు నిర్వహించనున్నందున గ్రామ,మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని జాబితాను రాష్ట్ర కార్యాలయానికి పంపాలని అడహక్ కమిటీ పేర్కొంది. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేరు సంఘం ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్‌రావు, ముఖ్య సలహాదారుడు భాస్కర్‌రావు, అడహక్ కమిటీ కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు, నాయకులు ఎస్‌బి. సంగేశ్వర్, డి.నర్సింగ్‌రావు, కె.వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు అనేక జిల్లాల్లో ఎన్నికలు జరిగాయని,ఇంకా కొన్ని జిల్లాల్లో మాత్రమే జరగవలసి ఉందని చెప్పారు. మార్చి 31లోగా ఎన్నికలు నిర్వహించుకోవాలని వారు పేర్కొన్నారు.

విద్యార్థి అదృశ్యం

బి. రాజ్‌నేశ్(ఫైల్)

కవాడిగూడ, ఫిబ్రవరి 29: దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దోమలగూడలోని జ్యోతినగర్ కూరగాయల మార్కెట్‌లో మూడో అంతస్తులో ఉంటున్న బీ. శాంత్‌కుమార్ కుమారుడు బి. రాజ్‌నేశ్(17) అనే విద్యార్థి ఈ నెల 24న అదృశ్యమయ్యాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాజ్‌నేశ్ 5.0 అడుగుల ఎత్తు, బ్లూ టీ షర్ట్, ముదురు వైలెట్ నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, హిందీ, కన్నడ, మరాఠీ, ఇంగ్లిష్ భాషలు మాట్లాడుతాడని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ముషీరాబాద్,ఫిబ్రవరి 29 : బీఆర్‌ఎస్ అడిక్‌మెట్ డివిజన్ నాయకుడు మల్లికార్జున్‌రెడ్డి గురువారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనా యాదవ్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

హర్రాస్‌పెంటలో ప్రతిరోజూ ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ,ఫిబ్రవరి 29: హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి ఆధ్వర్యంలో హర్రాస్‌పెంట ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ప్రతిరోజూ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో బీపీ, షుగర్, జనరల్, నరాలు, నడుము, మెడ సమస్యలకు, లావు, పొట్ట తగ్గడానికి ఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 7286070331 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తా..

• ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

• పీఎస్ వద్ద రూ. 3.60 కోట్లతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

పోలీస్‌స్టేషన్ వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఫిబ్రవరి 29: డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గురువారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పక్కన రూ. 3.60 కోట్లతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ముషీరాబాద్ చౌరస్తా నుంచి యూపీహెచ్‌సీ దవాఖాన వరకు డ్రైనేజీ సమస్యలున్నాయని, దాంతో పనులను ప్రారంభించామన్నారు. ముషీరాబాద్‌లో పార్కుల అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం మోహన్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జయసింహ, భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసోద్దీన్ తహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, నాయకులు ఎ. శంకర్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, మహ్మద్ అలీ, ఎం. ప్రభాకర్,శివ ముదిరాజ్, ఆర్.శ్రీనివాస్, శ్రీధర్‌చారి, మక్బూల్, జబ్బార్, దస్తగిరి, కృష్ణ, గోరఖ్‌నాథ్, ప్రవీణ్, ఉమారాణి, సంధ్యారాణి, స్రవంతి పాల్గొన్నారు.

ఎవరు ఏంచేశారో ప్రజలు చూస్తున్నారు..

నియోజకవర్గంలోని ప్రతి పార్కును ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని కొందరు నాయకులు చెప్పుకుంటున్నారని, ఎవరు? ఎంత అభివృద్ధి చేశారన్నది నియోజక వర్గ ప్రజలు చూస్తున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. 24 గంటలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. చిన్న చిన్న బోర్లు వేసి అంతా నేనే చేశానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. తాను ఏం పనులు చేపట్టానో తనకు తెలుసునన్నారు.

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జీఆర్‌పీ సికింద్రాబాద్ యూనిట్ ఎన్నిక



సికింద్రాబాద్ యూనిట్ సభ్యులను అభినందిస్తున్న టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 29 : టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ(ముజీబ్) ఆదేశాల మేరకు గురువారం సికింద్రాబాద్ జీఆర్‌పీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కేఆర్ రాజ్‌కుమార్ ఎన్నికల అధికారిగా, సహ ఎన్నికల అధికారిగా వైదిక్ శాస్త్ర నియమితులయ్యారు. యూనిట్ అధ్యక్షుడిగా సి.దినేశ్ ఉపాధ్యక్షులుగా ఎన్.భాస్కర్‌రావు, బి.నవీన్, ఎస్.నరహరి, కార్యదర్శిగా జి.శ్రీదేవి, సంయుక్త కార్యదర్శిగా అహ్మద్ అలీ బాష, సుస్మి జాదవ్, కోశాధికారిగా ఎ.సతీశ్‌కుమార్, ఈసీ సభ్యులుగా జే.అవినాష్ రాజ్, ఈ.సాయి రాఘవ, సందీప్‌కుమార్, బి.సంగీతకు ఎలక్షన్ ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూనిట్ సభ్యులు, డాక్టర్ ముజీబ్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, నరేశ్‌కుమార్, ముఖీమ్ ఖురేషిలను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో టీఎన్జీఎస్ యూనియన్ కేంద్ర సంఘం సభ్యులు టి.పర్వతాలు, జిల్లా ఏపీఆర్‌ఓ మహ్మద్ వహీద్, ముస్తాఫా షరీఫ్, జిల్లా యూనిట్, సీఐడీ యూనిట్ అధ్యక్షుడు ధన్‌రాజ్, ఈఎన్‌టీ ఆస్పత్రి అధ్యక్షుడు టి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణకు అన్ని వర్గాలు కృషి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 29: బాలికల హక్కుల పరిరక్షణకు అన్ని వర్గాలు కృషి చేయాలని ఇఫ్లూ యాక్టింగ్ వీసీ ప్రొఫెసర్ సురభి భారతి పిలుపునిచ్చారు. ఇఫ్లూలో బేటీ బచావో బేటీ పడావో పథకంపై ఇంగ్లిష్ అండ్ ఫారెన్‌లాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల భద్రత, వారి చదువుకు పాటుపడాలని అన్నారు. ఐసీఎస్ఎస్ఆర్– ఎస్ఆర్‌సీ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ శాంసన్, దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ సుప్రశాంతి దేవి పాల్గొన్నారు.

శివనవీన్‌కుమార్ బెయిల్ తిరస్కరణ

• కొనసాగుతున్న విజిలెన్స్ దాడులు

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ) : అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలక్రిష్ణ తమ్ముడు శివనవీన్‌కుమార్ తరపున దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌ను తిరస్కరిస్తూ గురువారం ఏసీబీ కోర్టు జడ్జి మొహ్మద్ అఫ్రోజ్ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు శివబాలక్రిష్ణ మేనల్లుడు భరత్‌కుమార్, సత్యనారాయణమూర్తి, కూతురు, భార్య పేర్లపై రిజిస్ట్రేషన్లు చేయించారని,ఆయన తమ్ముడిపైనా రిజిస్ట్రేషన్ల పత్రాలు అధికంగా ఉన్నాయని పబ్లిక్ ప్రాసికూటర్ కోర్టుకు వివరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) వాదనల్ని ఏకీభవిస్తూ శివ నవీన్ కుమార్ బెయిల్‌ను తిరస్కరించారు. రిమాండ్ తేదీ నుంచి ఇప్పటివరకు ఏసీబీ అధికారులు చేపట్టిన విచారణ నివేదిక గు రించి తెలుపలేదని పీపీని జడ్జి ప్రశ్నించారు. అందుకు పీపీ బదులిస్తూ ఆస్తుల వివరాల్ని నేటివరకు అధికారులు సేకరిస్తూనే ఉన్నారన్నారు. నిందితులు విడుదలైతే సాక్షులను, సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశముందని కోర్టుకు తెలిపారు. మరోవైపు హెచ్ఎండీఏలో విజిలెన్స్ అధికారులు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్రమ అనుమతులపై అధికారులు తనిఖీలను నిర్వహిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా సమీక్ష నిర్వహించి ఆదేశాలివ్వడంతో రాజకీయ రంగులు పులుముకుంటున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది.

అక్రమ లేఅవుట్లపై అనుమతిలిచ్చారని, అమీర్‌పేట్ కార్యాలయంలో ఉన్న హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులు కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అనుమతులపై శివబాలక్రిష్ణ హస్తం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రభుత్వానికి అందించే విజిలెన్స్ అధికారుల నివేదిక ఆధారంగా ఈ కేసు మలుపులు తిరిగే అవకాశమున్నది. దాంతో ఇప్పట్లో వీరిద్దరికీ బెయిల్ మంజూరు కావడం సందిగ్ధమే.

భాషపాక శ్రీనివాస్‌కు సన్మానం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి,ఫిబ్రవరి 29 : తెలంగాణ స్టేట్ సిల్ట్ వెహికల్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన భాషపాక శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ భాషపాక శ్రీనివాస్‌ను సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్, నర్సింగ్‌రావు, శివ ముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి పాల్గొన్నారు.

డీసీపీకి ..

కాచిగూడ,ఫిబ్రవరి 29: ఈస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్‌ను ఆయన కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకుడు, బీర్‌పూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనె ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయన వెంట రాహుల్, తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్ పోటీ పరీక్షలో 'మెథడిస్ట్' విద్యార్థి ప్రతిభ

అబిడ్స్, ఫిబ్రవరి 28 : మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్స్ అకాడ మీ నిర్వహించిన ఆన్‌లైన్ పోటీ పరీక్షలో కళాశాల విద్యార్థి ఎం వెంకటేశ్ ప్రతిభ కనబర్చి కంప్యూటర్ కోర్సుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు జిబెన కోప్ విద్యార్థి వెంకటేశ్‌ను అభినందించారు. ఆయన వెంట కార్పొరేట్స్ కమ్యూనికేషన్స్‌మేనేజర్ మోహన్‌దాస్, డాక్టర్ వై మస్తానమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భూక్య లక్ష్మణ్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉన్నారు.